కథ

# ఉంచుకోరాదూ...

— సి. సుజాత

*'రేవతీ ఆగు..ఆగు!'*

*సిగ్నల్ లైట్ పడగానే బండి స్టార్ట్ చేయబోయిన రేవతి దిక్కులు చూసింది. కదులుతున్న వాహనాలు తప్పించుకుంటూ చంద్రమండలంలో మానవుడు గెంతినట్టుగా పరుగెత్తుకొస్తున్నాడు ప్రకాశం.*

రేవతి బండి ఓ పక్కకి లాగి స్టాండ్ వేసి నిలబడింది.

'ఏందబ్బా...బాగుండా?' అన్నాడు వగర్చుకుంటూ ప్రకాశం.

'వీబొంద' అన్నది పళ్ళు బిగబట్టి రేవతి.

'అడిగిందానికి సమాధానం అదిగాదే..! అన్నాడు ప్రకాశం.

'ఆ నడకేంటే.. ఆ పరుగులేంటే.. ఆ పోలికేకలేమిటే?

'ఇదేవన్నా మీ ఊరనుకున్నారా?' అన్నది రేవతి.

'ఎట్టనుకొంటా..ఎంతమాత్రం అనుకోలా. చెప్పు.. చెప్పు.. ఇంకా.. ఎట్టున్నారు పిల్లకాయలు? వీ మొగుడి కతేందీ?

రేవతి ప్రకాశం వంక చూసింది. పదేళ్ళనాడు ఎలాగున్నాడో అచ్చం అలాగే. అదే వుంగరాల జుత్తు. అయితే నెరిసిపోయి. అదే ప్రేమగా నవ్వే మొకం, వదులు చొక్కా. టక్‌చేసి లాగి పారేశాడు గావును! నలిగిపోయివుంది. అట్లా పరకాయించి చూస్తోంటే ప్రకాశం నవ్వేడు.

'టై కూడా కట్టేన్లే! జేబులో పెట్టా!'

రుజువు కోసం పాంటు జేబులోంచి కాస్త పైకిలాగి చూపెట్టేడు.

'ఎప్పుడొచ్చా'

'పదిరోజులైంది. పాత నెంబర్ మారినట్టుంది. ఎల్లాగా చూడ్డం అనుకొన్నా. వేకిల్ అడ ఆగింది. దిక్కులు చూస్తూ వుండా.. దొరికావు'.

'డ్రైవింగ్ వచ్చా?'

నయ్యాం. మదికి నడపనే సరిగ్గా రాదని నా పెళ్ళాం, ఇందాకా నువ్వూ, ఇంకా సవాలక్షమంది సాక్ష్యాల్తో సహా జెప్పినంక ఇంగ డ్రయివింగట!'

ప్రకాశం విరగబడి నవ్వాడు. రేవతీ నవ్వేసింది.

'ఇంటికి పదా..!'

'ఇప్పుడేదా.. ఎగ్జిక్యూటివ్‌ల మీటింగ్ ఏడిసింది. పదిగంటల తరువాతే మనకి విముక్తి. గోల్కొండలో దిగినా. రేపొస్తాలే!

'సర్లే ఓపని చేద్దాం. రెండడుగులు వేస్తే ఇల్లు. ఓసారి అల్లా తొంగి చూడు. రెండు నిమిషాల్లో కాఫీ ఇస్తా. తర్వాత నీఇష్టం. నీకు పని అయిపోతే ఓ ఫోన్ కొట్టిరా. మనం కొంపలో వుండేదే తక్కువ', అన్నది రేవతి.

'మీ సేల్స్ మేనేజర్ కలిశాడు నాకు ఈ మద్దెని. ప్రమోషన్ కూడా వద్దన్నావంటనే. ఎందుకీ తిరుగుడు పని పెట్టుకున్నా..'

రేవతి చిన్నగా నవ్వి స్కూటీ దగ్గరకు నడిచింది. స్టాండ్ తీస్తూ 'అల్లా తీరుబడిగా వున్న పనులు చేయలేనోయ్. పనిలో ఇంత టెన్షన్ అనుభవిస్తే తప్ప నాకు తోచదు. నిమిషం తీరిక లేని పని కావాలి' అన్నది.

'సరే నడుస్తా పా.. అన్నాడు ప్రకాశం..కళ్ళు నీళ్లొస్తాయని భయం వేసిందతనికి. చేయి తిప్పి ఆపక్కన ఆగిన జీపు డ్రైవర్‌కేసి సంజ చేశాడు.

'అడ పార్కింగ్‌లో పెడతాడ్లేపా. రెండడుగులు ఏసేదానికి మద్దిన అడి తోడెందుకు?

బండి స్టార్ట్‌చేసి 'ఎక్కు' అన్నది రేవతి.

'పడెయ్యవు గదా!' అన్నాడు ప్రకాశం ఎక్కి కూర్చుని.

బండి లాక్ చేసి, బాగ్ తీసుకుంటూ.

'ఒక్కనిమిషం ప్రకాశం. కాఫీ తాగి పోదువు. ఇదే ఇల్లు', చెబుతూనే ఇంటి తలుపులు తెరిచింది రేవతి. ప్రకాశం జేబుల్లో చేతులు పెట్టుకుని తీరిగ్గా దిక్కులు చూస్తూ గడపలు దాటివచ్చాడు. ముందుగా గోడలపైకి పోయింది అతని దృష్టి. హాలులో నీటుగా సర్ది వున్న సోఫాసెట్టు, రెండు మోడాలు, మూలగా టి.వి.స్టాండ్ మీద టి.వి. తప్ప ఇంట్లో ఏవీ లేవు. ముఖ్యంగా గోడలు శుభ్రంగా, ఖాళీగా వున్నాయి. ప్రకాశం కళ్ళు చెమర్చాయి. ఆ గోడలమీద ఒకప్పుడు అందమైన..కాదు మనోహరమైన పెయింటింగ్‌లు తీర్చిదిద్ది వుండేవి. పురివిప్పి ఆడే బుల్లి, బుల్లి నెమళ్ళ బోర్డర్‌తో ఇంట్లో ఫ్లోరింగ్ అచ్చం తివాసీ పరిచినట్టు జ్ఞాపకం. ఈ పదేళ్ళలో ఆ గుర్తులు మాసిపోయాయి. లోపల నుంచి రేవతి కప్పుతో కాఫీ వచ్చింది.

'తాగిపో..అది పార్కింగ్ ప్లేస్ కాదు' అన్నది.

'మన్నేవడంటాడంట! మొత్తం మున్సిపాలిటీ మన గుప్పిట్లోనండీ' అన్నాడు ప్రకాశం కళ్ళెగరేసి.

'బడాయ్' అన్నది రేవతి.

'ఏందీ బోసి గోడలు.. అడి బొమ్మలేమైనయ్?' అడిగాడు.

రేవతి నిర్లిప్తంగా గోడల వంక చూసింది.

'తీసుకుపోయాడు. తీయలేనివి పెయింట్ వేయించేశాను'.

'కిష్టుడు ఈడకు రాడా?' అని అడగాలని ప్రాణం పీకింది ప్రకాశానికి. ఎట్లా అడగాలో అర్థంగాలే.


'పదినిమిషాలు కూర్చుంటా' అన్నాడు కిటికీలో ఎక్కడో కూర్చుని.

'పోతానంటావే మరి. వుండు. చీర మార్చుకు వస్తా!' అంటూ రేవతి లోపలికి వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళినవైపే చూస్తూ కూచున్నాడు ప్రకాశం.

'ఎల్లాగయిపోయింది రేవతి. ఒక మనిషి బుర్రలో ఓ స్ట్రా దిగ్గొట్టి అందిట్లోంచి మొత్తం మనిషిని పీల్చేస్తే ఎల్లాగుంటుందో అల్లా?'

అతనికి ఏడవాలనిపించింది. తల తిప్పి బయటికి చూశాడు రోడ్డువారగా ఓ గుర్రాడు తలొంచుకు నడుచుకుంటూ పోతున్నాడు.

'వైజాగ్‌లో యూనివర్శిటీ రోడ్లపైన తామంతా నడుస్తూ వెళ్ళేప్పుడు కృష్ణాగాడు అచ్చం అల్లాగే రోడ్డు చివర్నే జేరేవాడు కాస్త పెరిగిన గడ్డం. అయోమయంగా మొకం పెట్టటం, సిగరెట్ కావాలంటే అదేదో సొంత వస్తువు అడిగి తీసుకొన్నట్టు చేయి జాపి వూరుకునే తీరు. అతన్ని ప్రేమగా భరించే మిత్రుల మధ్య నుంచి ఎల్లా వెళ్ళిపోగలిగేవాడో కృష్ణ. ముఖ్యంగా రేవతి అంటే వున్న ఇష్టం ఎల్లాగా ఆవిరైపోయింది! ఒక మనిషి స్థానంలో ఇంకొక మనిషిని ఊహించచడం సాధ్యమా? పైగా రేవతి అంటే అమ్మాయి... ఆవిడ అందగత్తైనా. ఏమో! ముక్కు మీదికి జార్చిన కళ్ళజోడు వెనక, మొకం చిట్లిస్తూ తెలివిగా చర్చలు మొదలుపెట్టే ఆమె తీరు, వాదించి వాదించి గెలిచే ఆమె ఆత్మవిశ్వాసం..ఆ అమ్మాయి అంటే అభిమానం లేనిదెవరికి? గీసిన



ప్రతి గీతతోనూ రేవతిని ఆరాధించి, ఆరాధించి చివరికి ఈ కృష్ణుడు ఏంచేశాడు?

బుట్టబొమ్మలా అనిపించిన ఆ చీరె మార్చుకుని నైట్ వేసుకుని వచ్చింది రేవతి. జుత్తు గాలికి ఎగురుతోంది. దగ్గరగా వున్న మోడా లాక్కుని ఎదురుగా కూర్చుంది. అచ్చం అప్పటి రేవతిలాగా వుందా? అని పరికించి చూశాడు ప్రకాశం. ఎందుకో మరి తన కళ్ళే లోపమో! దిగులుగా అనిపిస్తుందేవిటి!

'ఇంగజెప్పు!' అన్నాడు కాళ్లు వూగిస్తూ ప్రకాశం.

'కోతిలా ఆ కిటికీలో కూర్చునే అలవాటు ఆఫీసరువైనా పోలేదు' అన్నది రేవతి.

'నా పెళ్ళాం గూడా ఇట్టనే బొత్తిగా. గౌరవం చూపించకుండా మాట్టాడుద్ది రేవతీ. ఆఫీసర్నని నీకయినా గుర్తుంది. దానికదీ లేదులే. వాకు తిన్నగా నడవనే చేతకాదనింది పో..!' ప్రకాశం నవ్వుతూనే అన్నాడు.

'పిల్లలూ, ఆమే కులాసాగా వున్నారా?

'ఊ.. నరిపోయె. నన్నూ ఇదే ప్రశ్న అడిగినా! ఆడి సంగతి జెప్పు. ఇంగా అక్కడ్నేగా వుండటం అంతా!

'నువు ఎంత ప్రయత్నం జేసినా నన్ను ఏడిపించ లేవులే గానీ అట్లా వుండు. సారీ.. కృష్ణ సంగతేనా అడుగుతా. ఆవిడ దగ్గరే కొలువు కుదిరాడు. ఇంక ఇక్కడికి రావద్దని నేనే చెప్పా. ఎందుకీ వంటలూ, వడ్డనలూ, బాధ నాకు!'.

'మరి పిల్లలు!'

'హాస్టలేగా మొదట్నించీ. రోగాలొస్తే, కాలేజీలో చేర్చే పన్లొస్తే నేనే స్టుడియోకి ఫోన్ చేసి పిలుస్తా! వస్తాడు. పని చూస్తాడు. 'అంతే!' అంది రేవతి.

'నీ సంగతేవిటో మరి? నువ్వు సంతోషంగా వున్నావా?'

చురుక్కున చూసింది రేవతి.

'నువ్వు ఏం. ఆశిస్తావు ప్రకాశం? నేను విచా రంలో మునిగిపోయానంటే! లేదా అతని వియోగ

దుఃఖం భరించలేకపోతున్నాననుకుంటున్నావా? అనలేమనుకుంటారు మీరు? మగాళ్ళంతా ఒకే రీతిన ఆలోచిస్తారు కాబోలు. ఇదిగో చూడు, ఓ ఎదురు దెబ్బ తగిలిందనుకో! దెబ్బ నీకూ, నాకూ ఒకేలా వుంటుంది. నీకుమల్లే కృష్ణకి నేనూ ఫాన్‌నే. ఎంతో ప్రేమతోనే అతని చేయి అందుకొన్నాను. ఎప్పుడైతే నన్ను ప్రేమగా తాకిన కళ్ళలోంచి ఆమెను చూడడం మొదలుపెట్టాడో తేలిపోయింది వాడు నా మనిషి కాదని. ఒక్క నిమిషంలో అతని మీద నాకు మమకారం చచ్చిపోయింది తెలుసా?'

'ఆడికంత చపలత్వం ఎందుకు?'

'చూదు మనిషి అంత స్వార్థంతో వుండే జంతువు ఇంకొకటి లేదు. కృష్ణకి నా ఉద్యోగం కావాలి. సంపాదనా కావాలి. పిల్లలు గావాలి. గొప్పలు కావాలి. నేను సతీ సక్కుబాయిలాగా అతన్ని కొలుచుకుంటూ వుండిపోవాలి. అతని కళారాధనకు అంకితం కావడం నాకెట్లా కుదురుతుంది? నా ఉద్యోగం లేకపోతే వీళ్ళంతా ఏం తింటారు?

ప్రకాశం కిటికీలోంచి బయటికు చూశాదు. ఎండ తగ్గిపోతోంది. ఎర్రని వెలుగు ప్రపంచం అంతా పరుచుకుంటోంది. అసలా వాతావరణంలోనే ఏదో డిప్రెషన్ వుందన్పించింది ప్రకాశానికి.

తలతిప్పి రేవతి వంక చూశాదు. పెదాలు కొరుక్కుంటూ ఉద్రేకం అవుకుంటోంది ఆమె.

'చూదూ! ఇదంతా నేను ఇనని కత కాదు రేవతీ! నివ్వేతోడు లేకుండా ఒక్కదానివే ఇల్లంతా ఈదుకొస్తున్నావని నాకు బెంగ' అన్నాదు ప్రకాశం.

రేవతి ప్రకాశం వైపు ఆపేక్షగా చూసింది.

'నామీద నీ అభిప్రాయమేమిటి?'

'ఏవుంటాదీ...విచిత్రంగా ఆమెవైపు చూశాదు ప్రకాశం.

'నా దోస్తువి. నువ్వు క్రిష్టిగాదు, శ్రీపతి, అక్బరూ, జగ్గుగాదు.. అళ్ళంతా నా దోస్తులే. నా చిన్నతనం నేను మరచిపోవట్లా. విశాఖను మదిలో వుంచుకున్నట్టే మిమ్మల్నీ మరిచిపోను. పోగొట్టుకోను!' అన్నాదు ప్రకాశం.

'ఇప్పుడు సరిగ్గా దారికొచ్చావు ప్రకాశం. స్నేహం, ప్రేమ, ప్రణయం, కామం, అభిమానం..వీటన్నింటికీ వేరే అర్థాలున్నాయి ఇవన్నీ సరిగ్గా అవే అర్థాలతో జీవితంలో ఇమిడిపోవాలి. ఏ మనిషితో కాస్త చనువు పెరిగితే ఆ మనిషి పట్ల నీకు పడకటింట్లో కలవాలనే భావమే కలిగితే ఆ మనిషి మనిషా? పశువా? ప్రకాశం కిటికీలోంచి కిందికి దూకాదు.

'పశువు ఎట్టాగయిద్దీ! ఆటికీ ఓ సమయం వుంటది. ఎప్పుడు పడితే అప్పుడు కోరిక పుట్టదే! మనిషికే ఈ కుట్రబుద్ధి!'

రేవతి మాట్లాడలేదు.

'రేవతి నన్ను పట్టించుకోదు. కెరీరిస్ట్. డబ్బు మనిషి', అని మనిషి మనిషి ముందు కిష్టిగాదు మొరపెట్టాదు రేవతీ' అన్నాదు ప్రకాశం.

రేవతి నవ్వింది.

'ఆవిడకూ అదే చెప్తారోయ్. నా ఆర్ట్, నా కోర్ట్ రెండూ నీకోసమేనని కట్టలకొద్దీ ప్రేమలేఖలు, నిట్టూర్పులు, నాకు క్లాసులు.. ఆవిడ ఆరాధనలు ఈయన శూన్యంలోకి చూడటాలు..అచ్చం అదంతా ఓ ప్రహసనం. 'యు ఆర్ మై హార్ట్ కృష్ణా!' అంటూ ఆవిడ పాదాల మీద వాలిపోయింది ఆస్తి, ఇల్లుతో సహా. కృష్ణకు కావలసిందీ అదే. మామూలు మనుషులు కారు. దేవతలు కావాలి. కష్టం లేకుండా అతనికి గడిచిపోవాలి. పిల్లల్ని కన్నాం. వాళ్ళనెక్కడ పారేసుకోను? నాకు పటం కట్టించినా నేను దేవత వేషం వేయలేను' ఆవలించింది రేవతి.

ప్రకాశం కిటికీలోంచి చూశాదు. బయట చీకటి కమ్మేస్తోంది. కనుచీకటిలో రేవతి ఒక చిన్ని బొమ్మలా కనిపిస్తోంది. ఈ అపురూపమైన బొమ్మను విసిరి పారేసేందుకు కృష్ణకు మనసెలా ఒప్పిందీ!

'రేవతీ.. నువ్వు ఎవర్నైనా వుంచుకోరాదూ?' అన్నాదు ప్రకాశం.

'అబ్బో! జాలి!' అన్నది రేవతి.

'జాలా! పాడా! వళ్ళు మండిపోతోంది. బడితెలా వున్నవాడివి ఇది తప్ప నాయనా అని నయగారపు మాటలు ఏం చెప్పగలను. వెధవని వదిలిపారేయ్ అంటాం. ఇల్లూ మొగుళ్ళు వదిలేసిన ఆడాళ్ళ సంగతేమిటి మరి?'

'కథలన్నీ కంచికెళతాయోయ్ ప్రకాశం!'

'మాట దాటెయ్యకు!'


'ఎంతమాట? విలువైన గని. ఉదాత్త హృదయుడు దొరకనీ ముందర! నాకు తీరిక చిక్కనీ..పిల్లల సెలవులూ, పరీక్షలూ.. అడ్డం రాకుండా వుంటే ఆలోచిద్దాం.. ఏవిటి మరి కదులూ! మీటింగంటివే..'

## మహేశ్వరి చూపించిన అందాలు



'ప్రేమించాను నిన్నే' సినిమా యూనిట్ షూటింగ్ కోసం కాశ్మీర్ వెళ్లినవుడు కాశ్మీరు ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా తీసుకొన్న ప్రత్యేక శ్రద్ధ వల్లే షూటింగ్ సజావుగా జరిగిందట. అంతే కాకుండా సినిమాలో సాధారణ జనం చూడలేని కాశ్మీరు అందాలను చాలా చక్కగా చూపించారట. దాంతో పాటు వనిలో వనిగా హీరోయిన్ మహేశ్వరి అందాలను కూడా బానే చూపించారని వినికిడి.

## మరోసారి ముడిపడిన గుల్షన్!



మొదటి పెళ్లి పెటాకులైన తర్వాత, పెళ్లి జోలికెళ్ళకుండా రూబీ భాటియా, దుర్గాజస్రాజ్, అమెరికా నటి కాథీషోయర్స్‌లతో పైపైనే కానిచ్చేస్తున్న గుల్షన్ గ్రోవర్ మరోసారి ముడిపెట్టుకోక తప్పలేదు. ఇంతకీ ఆవిడెవరనుకున్నారు? సి.ఎన్.ఎన్. ఆసియా ఛానల్ చీఫ్ అనిలూ ప్రతాప్. మంకీ పాండే ఇచ్చిన పార్టీ నుంచి 'అనిత'ని గంట తర్వాత ఇంటి దగ్గర దిగబెట్టిన గుల్షన్ ఈ నిర్ణయానికి వచ్చాడట.